క్లుప్తంగా

లయన్స్ గ్రీన్ అధ్యక్షుడికి సన్మానం

ఆర్మూర్‌టౌన్: బీజేపీ ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పాల్కం వేణు లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పాల్కం వేణును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెస్సు అనిల్‌కుమార్, పులి యుగందర్, బాసెట్టి రాజ్‌కుమార్, మూర్తి, కేలోత్ పీర్‌సింగ్ నాయక్ పాల్గొన్నారు.

ముసలమ్మ చెరువు పరిశీలన

మోర్తాడ్: మోర్తాడ్‌లోని ముసలమ్మ చెరువును పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జక్కం అశోక్ ఆదివారం పరిశీలించారు. వర్షాలతో చెరువులోకి నీరు వచ్చి చేరుతుండగా పరిసరాలు ఎలా ఉన్నాయని పరిశీలించారు. చెరువు వద్దకు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వీడీసీ ఉపాధ్యక్షుడు నూతుల రాజేందర్, సభ్యుడు సబ్బని సంపత్ ఉన్నారు.

బహుజనులకు రాజ్యాధికారం రావాలి



బాల్కొండ: బహుజనులకు రాజ్యాధికారం రావాలని డీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విశారదన్ మహరాజ్ పది వేల కిలోమీటర్ల పాదయాత్ర రెండు వసంతలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఉత్సవాలను నిర్వహించారు. బహుజనుల రాజ్యాధికారం కోసం డీఎస్పీ అధినేత నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కొండ: మెండోర మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ముత్యం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రమేశ్‌కు సన్మానం

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రానికి చెందిన గాంధారికర్ రమేశ్ డాక్టరేట్ సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయన స్నేహితులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఉత్తర తెలంగాణలోని సమగర (మోచి) కమ్యూనిటీలో మారుతున్న జీవన ఉపాధి పరిస్థితులపై అధ్యయనం చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్నేహితులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నందిపేట్: మండల కేంద్రంలో నందిపేట లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శౌరి బాబు, కార్యదర్శిగా గోపినాథ్, ట్రెజరర్‌గా నర్సయ్య ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు జిల్లా బాధ్యులు వి.లక్ష్మి, బస్వేశ్వర్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ అనిల్ పండిత్, జోన్ చైర్మన్ సుధీర్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

వన మహోత్సవం

బోధన్‌రూరల్: మండలంలోని అమ్దాపూర్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వన మహోత్సవం నిర్వహించారు. ఎస్సై నాగనాథ్ గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రామారావు మహరాజ్ జయంతి

బోధన్‌రూరల్: మండలంలోని రాజీవ్‌నగర్ తండాలో గిరిజనుల ఆరాధ్యదైవం తపస్వి రామారావు మహరాజ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు, బోగ్ బండార్ చేపట్టారు. ఆలయ కమిటీ ప్రతినిధులు రవిదాస్ నాయక్, రావూజీ, విఠల్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



బాల్కొండ: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రుణమాఫీ చేయడంతో మండలంలోని నాగాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు, రైతులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

వర్నిలో ఖర్గే జన్మదిన వేడుకలు

రుద్రూర్: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలను పాత వర్ని గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యలమంచిలి శ్రీనివాస్‌రావు, దశరథ్, గంగాప్రసాద్, బజ్యా నాయక్, పాత బాలకృష్ణ, రాంబాబు, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి

- కిటకిటలాడిన ఆలయాలు
- భక్తులకు అన్నదానం



నందీశ్వర మహరాజ్‌కు పాదపూజ చేస్తున్న భక్తులు



సీతారాం త్యాగి మహరాజ్ ఆశ్రమంలో భక్తులు

ఆర్మూర్‌టౌన్/ పెర్కిట్/ బోధన్‌టౌన్/ కమ్మర్‌పల్లి/ రెంజల్/నందిపేట్/ నవీపేట/ బాల్కొండ/ ఎడపల్లి: గురుపౌర్ణమి పర్వదినాన్ని భక్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని ఆలయాల్లో భక్తులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్మూర్ పట్టణంలోని సాయిబాబా ఆలయం, సిద్ధులగుట్టపై శివాలయం, పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సిద్ధులగుట్ట ఆస్థాన మహరాజ్ నందీశ్వర మహరాజ్‌కు భక్తులు పాదపూజ నిర్వహించారు. బోధన్ పట్టణంలోని ఎల్‌బీఎస్ నగర్‌లో ఉన్న సాయిబాబా ఆలయంలో భక్తులు పూజలు చేశారు. పట్టణంలోని శక్కర్‌నగర్‌లో ఉన్న రామాలయంలో శ్వాసమీద ధ్యాసధ్యానం– ఆత్మజ్ఞాన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మర్షి పితామహులు పత్రీజీ శ్రీమతి మాట్లాడారు. పత్రీజీకి శక్కర్‌నగర్‌తో విడదీయ రాని బంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్‌లో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ పుష్కరక్షేత్రంలో ఉన్న సీతారాం త్యాగి మహరాజ్ ఆశ్రమంలో భక్తులు గురు పూజోత్సవ వేడుకలు నిర్వహించారు. నందిపేట మండల కేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమంలో మంగిరాములు మహరాజ్‌కు భక్తులు పాదపూజ చేశారు. మహరాజ్ భక్తులకు బొట్టు పెట్టి ఆశీర్వదించారు. కొల్‌పూర్‌లోని శ్రీభూమయేశ్వర ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకుడు చింత రమేశ్‌స్వామి ఆధ్వర్యంలో భక్తులు యాగం చేసి అమ్మవారికి అభిషేకం చేశారు. నవీపేట మండలంలోని యంచలో ఉన్న శ్రీఓం జగదాద్రి ఆలయంలో భక్తులు పూజలు చేశారు. ప్రస్తుత కలియుగంలో ప్రజలు భక్తికి ఎక్కువగా అలవాటు పడటం శుభ సూచకమని బాల్కొండ అమృతధార సేవా సంస్థ పీఠాధిపతి హరాచారి నారాయణ అన్నారు. మండల కేంద్రంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సనాతన శ్రీరామ ఆలయంలో శ్రీరామ మఠం పీఠాధిపతులు జయరాం మహరాజ్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు.



భక్తులకు బొట్టుపెడుతున్న మంగిరాములు మహరాజ్



బోధన్ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



ఉప్లూర్ ఆలయంలో..

భక్తి శ్రద్ధలతో గోపాల కాల్వ ఉత్సవం

రుద్రూర్: మండల కేంద్రంలో విఠలేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గోపాల కాల్వ (ఉట్టి కొట్టడం, ప్యాలాలు, బెల్లంతో చేసిన లడ్లు ఎగురు వేయడం) ఉత్సవాన్ని ఘనంగా చేపట్టారు. ఆషాడ మాసంలో పౌర్ణమి రోజు ఉత్సవాన్ని నిర్వహించడం ప్రతి ఏడాది ఆనవాయితీగా వస్తోంది. శ్రీరుక్మిణి, విఠలేశ్వర స్వామి చిత్రపటంతో భక్తులు భజనలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఆలయాలు, ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన ఉట్టీలను భక్తులు పగులగొట్టారు. కార్యక్రమంలో ఆలయాల అర్చకులు రామశర్మ, శివప్పా, రాజేశ్వరప్పా, యువ రాజప్పా, నారాయణరావు, ఆలయ కమిటీ సభ్యులు గెంటిల సాయిలు, మోత్కురి లలేందర్, వీరేశం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా ఊర పండుగ

కమ్మర్‌పల్లి: మండలంలోని హాసకొత్తూర్‌లో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఊర పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గంగపుత్ర సంఘం సభ్యులు వల గొడుగుతో ర్యాలీ చేపట్టారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు కొమ్ముల రజనీకాంత్, కుందారం శ్రావణ్, చిన్న బాలయ్య, రాదారపు నర్సయ్య, ధన్‌రాజ్, అంజి, లింబాద్రి, ఆదర్శ్, గణేశ్, భారత్, వినయ్ పాల్గొన్నారు.



వలగొడుగు ప్రదర్శిస్తున్న గంగపుత్రులు

సంక్షిప్తం

కాంగ్రెస్‌లో చేరిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



భీమ్‌గల్: మండలంలోని కుప్కల్‌కు చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుణ్‌వీర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఆర్పీక్యాంప్‌లో బోనాల పండుగ

ఎడపల్లి: ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోచమ్మ, పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

హామీల అమలు కోసం ఉద్యమిస్తాం

భీమ్‌గల్: కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న అన్ని హామీలు అమలయ్యేంత వరకు బీజేపీ ఉద్యమం చేస్తుందని పార్టీ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో పార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులు, నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తోందని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కాంగ్రెస్ అక్రమాలను ఎండగడతాం

భీమ్‌గల్: అవినీతి, అక్రమాలకు పాల్పడే కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నిస్తూ ప్రజాకోర్టులో నిలబెడతామని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని బెజ్జోరలో బీఆర్ఎస్ కార్యకర్తపై జరిగిన దాడి నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదివారం ఒక ప్రకటనలో నిరసన తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించినందుకు దాడి చేయడం సరైంది కాదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల అరాచకాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

బాల్కొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని పార్టీ మండల అధ్యక్షుడు అంబటి నవీన్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. పార్టీ బలోపేతానికి అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్ చారి, గణేశ్, చందు, జగన్, జక్కం శ్రీకాంత్, కల్లెం సుధాకర్, రామన్ శివ, శివానంద్, లింగం, నవీన్, భూమేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కుళాయిలను ప్రారంభించిన అన్వేష్‌రెడ్డి

వేల్పూర్: పచ్చలనడ్కుడలోని మాదిగవాడలో రూ. 4 లక్షల వ్యయంతో బోరు మోటారు ద్వారా ఏర్పాటు చేసిన కుళాయిలను రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పదేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు, సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అన్వేష్‌రెడ్డిని కాలనీవాసులు, సంఘం సభ్యులు సన్మానించారు.

మాటుకాలువ పరిశీలన

పచ్చలనడ్కుడ పెద్దచెరువుకు చింతలూరు వద్ద ఉన్న మాటుకాలువకు ఇటీవల నిర్మించిన గైడ్‌వాల్‌ను అన్వేష్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి, గంగారెడ్డి, గంగాధర్ తదితరులు ఉన్నారు.



కుళాయిలను ప్రారంభిస్తున్న అన్వేష్‌రెడ్డి

నీట మునిగిన పంటలు

ఆర్మూర్‌టౌన్: రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీటమునిగాయి. ఆలూర్ బైపాస్ రోడ్డులో బ్రిడ్జి కింద వరద నిలిచిపోవడంతో పంటలు నీట మునిగిపోయాయి. సమస్యను అధికారులకు విన్నవించినా స్పందించక పోవడంతో రైతులు తమ సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో పేరుకుపోయిన పూడికను తొలగించారు.



పూడికను జేసీబీతో తొలగిస్తున్న రైతులు

సమాచారం..

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

రెంజల్: ఫార్మర్స్ గ్రూప్ లైఫ్ ఇన్సురెన్స్‌కు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆగస్టు నెల 5 వరకు చివరి తేదీగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జూన్ నెల 28 వరకు డిజిటల్ పట్టా పాస్ పుస్తకం అందిన రైతులు ఆయా గ్రామాల ఏఈవోల వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు 18 నుంచి 59 ఏళ్లు నిండిన వారు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు శివాలయంలో పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీ సేవ నిర్వహించనున్నట్లు సభ్యులు తెలిపారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	ట్విస్టర్ (హిందీ) – 11.50, 6.40, 9.30 భారతీయుడు-2 (తెలుగు) – 02.45
స్క్రీన్-2 –	కల్కి – 2898 ఏడి (3డీ-తెలుగు) – 11.00, 2.45, 6.30, 10.15
స్క్రీన్-3 –	డార్లింగ్ (తెలుగు) – 11.40, 3.05, 6.25, 9.45
స్క్రీన్-4 –	ది బర్త్‌డే బాయ్ (తెలుగు) – 02.20, క్రైమ్ రీల్ (తెలుగు) – 5.00 పేకమేడలు (తెలుగు) – 7.35 భారతీయుడు-2 (తెలుగు) – 10.15

నిండిన చెరువులు.. పారుతున్న అలుగులు



నిండిన కూనేపల్లి చెరువు



నాగన్‌పల్లి శివారులో ప్రవహిస్తున్న వరద



రుద్రూర్ పెద్ద చెరువులోకి చేరిన నీరు

- కోతకు గురైన రహదారులు
- పలు గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు

రెంజల్/ బోధన్/ బోధన్‌టౌన్/ రుద్రూర్/ బాల్కొండ/ మోర్తాడ్/ బాల్కొండ/ భీమ్‌గల్/ ఎడపల్లి: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని చెరువులు నిండిపోయాయి. ఆదివారం నుంచి అలుగులు పారడంతో ఆయకట్టు భూములు నీట మునిగాయి. రెంజల్ మండలంలోని కళ్యాపూర్, కూనేపల్లి, దూపల్లి, బోర్గాం, నీలా గ్రామాల్లోని చెరువులు నిండి అలుగుల పైనుంచి నీరు పారుతోంది. బోధన్ మండలంలోని నాగన్‌పల్లి శివారులోని పసుపు వాగులో వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. బెల్లాల్ చెరువు నిండిన వరదతో కళకళలాడుతోంది. కోటగిరి, పొతంగల్, రుద్రూర్ మండలాల్లోని చెరువులకు వరద వచ్చి చేరింది. పొతంగల్ మండలం దొమలెడ్గి వాగుపై బ్రిడ్జి పనులు కొనసాగుతున్నందున వాహనాల రాకపోకల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలికంగా రోడ్డు కోతకు గురైంది. ముప్కాల్ మండలంలోని గుండెవాగు ప్రవాహ ఉధృతి పెరిగింది. దీంతో చుట్టూ ఉన్న పంట పొలాల్లో వర్షపు నీరు చేరి చెరువులను తలపించాయి. బాల్కొండ మండలం బస్సాపూర్‌లో ఎగువ ప్రాంతాల నుంచి భారీ వరద రావడంతో వరద కాలువలోకి నీరు పోటెత్తింది. మోర్తాడ్ మండలంలోని పెద్దవాగు పరవళ్లకు స్వర్ణపు వాగు తోడు కావడంతో ధర్మోరా, పాలెంల మధ్య వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం నిండుకుండలా మారింది. ధర్మోరా, పాలెంల మధ్య వాగులో నిర్మించిన కాజ్‌వే నీట మునిగి రెండు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కురుస్తున్న వర్షాలకు బాల్కొండలో 119.2, ముప్కాల్‌లో 143, మెండోరాలో 112.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ప్రధాన పొలాల్లో వర్షపు నీరు వచ్చి చేరింది. ముప్కాల్ మండలం వేంపల్లిలో 143 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భీమ్‌గల్ మండలంలోని కప్పల వాగు జలకళను సంతరించుకుంది. ఎడపల్లి మండలంలోని అంబం వై గ్రామ శివారులోని చెక్‌డ్యామ్ పొంగి పొర్లుతోంది. నీటితో నిండిన చెక్‌డ్యాంలను గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.



దొమలెడ్గి-కొల్లూర్ వాగువద్ద కోతకు గురైన రోడ్డు



గుండెవాగులోకి ప్రవహిస్తున్న వరద



రెంజర్లలో కోతకు గురైన దారి



పారుతున్న కప్పల వాగు



అంబం(వై) చెక్‌డ్యామ్ నుంచి పారుతున్న నీరు



అలుగు పారుతున్న కళ్యాపూర్ చెరువు



బొప్పాపూర్ శివారులో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు



చిక్కడపల్లి చెరువులో..



మెండోరాలో సోయా పంటలో చేరిన నీరు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఆర్మూర్‌టౌన్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో స్వేచ్ఛ కాలనీ సమైక్య కాలనీ అనే నినాదంతో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని 8వ వీధి నంబర్‌లో భారీ వర్షంతో మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో సభ్యులు కొక్కెర భూమన్న, ఎల్‌టీ కుమార్, రాజు, నర్సయ్య, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను విస్మరించవద్దు



మోర్తాడ్: గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరించవద్దని ఉద్యమకారుల మండల కమిటీ అధ్యక్షుడు యామ నర్సయ్య సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తించి ఇంటి స్థలం, పింఛన్‌ను మంజూరి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మల్లూరి రాజారాం, బాబురావు, మామిడి గంగాధర్, దశరథ్, చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీకి భారీగా దరఖాస్తులు



వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ శివారులో ఉన్న కేజీబీవీలో వంట పని, గదులు శుభ్రపరిచే పనులకు భారీగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. సుమారు 50 మందికి పైగా మంది దరఖాస్తు చేసుకోవడంతో పోటీ నెలకొంది. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సు 61 ఏళ్ల నిబంధన ఉండడంతో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారికి అదే నిబంధనను అమలు చేస్తున్నారు. దీంతో ఇక్కడి కేజీబీవీలో హెడ్ కుక్, ఇద్దరు అసిస్టెంట్ కుక్‌లు, ఒక స్వీపర్ పోస్టులు ఖాళీ ఏర్పడ్డాయి. వీరి స్థానంలో కొత్త వారిని నియమించడానికి ఈనెల 18 నుంచి 20 వరకు దరఖాస్తులు స్వీకరించారు. హెడ్ కుక్‌కు పదోతరగతి, అసిస్టెంట్ కుక్, స్వీపర్‌కు ఏడోతరగతి ఉత్తీర్ణులై ఉండాలని నిబంధన విధించారు. కేజీబీవీ ప్రభుత్వానిది కావడంతో ఒక్కసారి చేరితే శాశ్వతంగా ఉండొచ్చనే అభిప్రాయంతో చాలామంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇతర చోట్ల రోజువారి వేతనం పనులు సక్రమంగా లభించకపోవడం, తక్కువ వేతనం ఇవ్వడం వంటి పరిస్థితులు నెలకొనడంతో వంట పని, పారిశుధ్య పనుల పోస్టులకు డిమాండ్ ఏర్పడింది.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంనాథ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776
బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ కృష్ణ : 7997958178
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899